# గొప్ప బీద

శ్రీ సత్తిబాబు

మండువేసంగి. అగ్గికత్తెరరోజులేమో ఆరోజు మరీ ఎండ తీవ్రంగా కాస్తోంది. సూర్యుడు నడినెత్తిన తాండవమాడుతున్నాడు ప్రళయకాలరుద్రుడల్లే. గాలి చలనంలేదు. ఓవేళ చెట్టుకొమ్మ ఊగులాడినా గొంతుకలో తడికూడ ఇగిర్చేస్తోంది.

ఎండపోడకి ఎక్కడిజీవరాసు లక్కడేవుండి పోయ్యాయి. పరిచారికలు ఉపచారాలు సల్పుతూ సల్పుతూవుండగా, చలువపందిళ్లలో వట్టివేళ్ల తడకల మధ్య విశ్రమించారు గొప్పవాళ్లు. తాటి ఆకుల గుడిశల్లోనే నీళ్లుచల్లి ఎండతగ్గటానికి వెయ్యిదేవుళ్లకు మొక్కుతూ కూచున్నారు బీదవాళ్లు.

డబ్బుగలప్రయాణీకులు బంగాళాల్లో విడుదులు దిగారు. కాలినడక బాటసార్లుమాత్రం గుబురుగా బలిసినచెట్టు మొదళ్లవద్దనే మజిలీలు వేశారు.

గూళ్లల్లో పచ్చటి లేత ఆకులు పరుచుకుపడుక్కున్నై కొన్నిపక్షులు. చెట్టుకొమ్మనే ఆధారంగా చేసుకుని తల్లక్రిందులా వ్రేలాడే నిస్సహాయపక్షులు మాత్రం టపటపా రాలిపోతున్నై ఎండపాటుకి.

నీటివొడ్డున సంచరించే వోపక్షిమాత్రం ఈ ఎండ ధాటి కాగలేకపోయింది. భూమితోపాటు నీరుకూడ ఎండకు వేడెక్కిపోయింది. అంచాత ఓ చల్లగావుండే చెట్టుపైకి ఎగిరిపోయింది. అక్కడకూడ ఎండ గాడ్పు ఎక్కువయిపోయింది. గొంతుకలో తడిపూర్తిగా యింకిపోయింది. అక్కడనుండికూడ ఎగిరిపోయి ఓ దట్టంగా పెరిగిన అడవిమధ్య విశాలంగా కొమ్మలువేసిన చెట్టుపై వాలింది. ఎండ గాడ్పుమాత్రం నిప్పుకణాల్లాగ తగుల్తోంది. శరీరంలో సర్వావయవాలూ పూర్తిగా వేడెక్కిపోయాయి. ఎగరటానికి కూడ శక్తి తగ్గిపోయింది. ఆపక్కనే ఓ గూడువుంది. గూటివరకూ మెల్లిగ ఎగబాకి చూచింది గూట్లోకి. ఆగూట్లో ఓపక్షి పచ్చగా ఆకులుపరుచుకుని భార్యా పిల్లఁతో వెచ్చగా నిద్రిస్తోంది. నీటిపక్షి మెల్లగా పిల్చింది రెండుసార్లు. గూట్లోపక్షి పడుక్కునే అడిగింది "ఎవరు నువ్వు?"

"నేనుకూడ ఓపక్షినే. ఎంత తీవ్రంగావుంది. దయతలచి ఈ ఒక్కఘడియ ఆశ్రమం ఇప్పిస్తావేమో నని వొచ్చాను అంది నీటిపక్షి.

"వీల్లేదు. ఏం? అంతబద్ధకంవా! నాలాగే నువ్వు కూడ ఓగూడు నిర్మించుకోలేకపోయ్యావు"అంది పక్షి. "ఏంచెయ్యమన్నావు. గూడు నిర్మించుకొనేశక్తిలేదు నాకు అలాఅయితే గొప్ప బీద ఎందుకుంటారు? ఇది తెలిసేకాబోలు భగవంతుడు నాకాశక్తి ఇవ్వలేదు." అంది జాలిగా నీటిపక్షి. వడిగాడ్పుకు శరీరం పూర్తిగా వశమయిపోయింది.

"ఆది నీఖర్మ. దేవుడే చెయ్యనిదానికి నేనేం చేస్తాను. ఫో!—"అంది గూడుపక్షి నిర్దయగా. నీటి పక్షికి ఎగరటానికి రెక్కలొచ్చాయి కాదు. కాళ్లు తేలిపోయాయి. కళ్లు చీకట్లు కమ్మాయి. పాపం అట్లాగే స్పృహతప్పి పడిపోయింది నేలకు.

◆ ◆ ◆

కొద్దిసేపట్లో ఆకాశమంతా కారుమేఘాలతో నిండిపోయింది. ఉరుములు మెరుపులు బీభత్సంగా మిన్నుమీదపడేటట్టు వుంది. పెనుప్రళయంగా గాలి వేయసాగింది. మహావృక్షాలుకూడ విరిగిపోతున్నై. గూడుకట్టుకున్నపక్షి కొమ్మకూడ ఫెళఫెళ విరిగి నేలపడిపోయింది. ఓపిల్లకూడ చనిపోయింది. గూట్లోనుంచి మెల్లగా భార్యతోకూడ ఈవలకొచ్చింది. చలికి శరీరం వడకట్టిపోయింది. అలాగే మెల్లిగా ఆకులు మధ్యనుంచుండి.

స్పృహతప్పిపడిపోయినపక్షికి చల్లగాలికి తెలివొచ్చింది. శరీరం దానంతటదే మేలుకొంది. మెల్లగా కళ్లు విప్పిచూసింది. ఇందాకటి ప్రకృతి అప్పుడే మారిపోయింది. ఆ ఎండగాడ్పు, ఆ ఎండపొడ ఇప్పుడు లేదు. కుంభవృష్టిని క్షోణీపాతంగావర్షం పడుతోంది. చుట్టూ పిలయేర్లు పాకలుకట్టి పారుతున్నై. జీవజంతువులన్నీ కిలకిలధ్వనులు చేస్తున్నై. పక్షి లేచికూచుంది. ఎదురుగా ఇందాక తనను తగిలేసినపక్షే!—నడిచివెళ్లింది అంతవరకూ. గూటిపక్షికి సిగ్గు అవమానం భయం ఒక్కసారి కలిగాయి. కాని ఏంచేస్తుంది?—నీటిపక్షి స్వాభిమానంతోనే అడిగింది. "పాపం! ఎంతపని జరిగింది!—పిల్లకూడ చనిపోయింది. గూట్లో పక్షులు కూడ కష్టాలొస్తయ్ కాబోలు! — నాకు నువ్వు ఆతిథ్యం ఇవ్వకపోవటం మేలయ్యింది. ఇస్తే నేనేమయే దాన్నో. గూటిపక్షికి ఇదంతా చాల అవమానకరంగా తోచింది. పక్కనిభార్యాకూడవుంది. శరీరం వుబ్బించి, వెంట్రుకలు నిక్కించి ఒంటికాలుపై నిల్చుంది దర్జాగా నాకేమన్నట్టు.

నీటిపక్షి తిరిగిఅంది. "మాఇంటికొస్తే మంచి సదుపాయంచేస్తాను."

ఈసారికి పక్షికి మరీ కోపంగా వొచ్చింది. "నాకునీ ఆతిథ్యం అఖ్ఖర్లేదు. పో!-నాతోటలోనుంచి నా ఆవరణలోనుంచి అవతలకుపో!" అందికోపంగా.

నీటిపక్షిఅంది. అయితే అది నీఖర్మ: బ్రతికివున్నంతకాలమే ఈ గొప్పబీదల తారతమ్యం. ప్రకృతిలోజరిగిన ఈమాత్రం చిన్నఅలజడికి, పరిణామాకే ఈగతికొచ్చాం. ఆగర్వమే బ్రతికున్నంతకాలం మరీ అధోగతిపాలుచేస్తోంది. ఆతరువాత గొప్ప బీద ఒక్కచోటనే కలుస్తారులే" అని తుర్రున పారిపోయింది కొలను వొడ్డుకు.

పదవ వార్షికోత్సవసందర్భంతో

## తగ్గింపు వెలలు

ప్యారిస్ గోల్డు (రిజిష్టర్డు) ఒకటే మొదటితరగతి బంగారానికి సాటియైన ఇమిటేషన్ బంగారమని జ్ఞప్తియుందుంచుకోండి. పది సంవత్సరములనుంచి గుణములేనిచో డబ్బు వాపసు చేస్తామనేపూచీతో దీన్ని అమ్ముతున్నాము. ఇంత తక్కువధరకు, దీనితో సమానమైన ఇమిటేషన్ బంగారాన్ని ఎవరూ కనిపెట్టలేదు. రిజిష్టరుకాకుండా క్రొత్త ఇమిటేషన్ బంగారం ఎక్కడైనా కొని నష్టపడిఉంటే, దయచేసి మా ప్రసిద్ధమైన "ప్యారిస్ బంగారం" (రిజిష్టర్డు) కొని చూడండి. మీ డబ్బుకు నష్టం లేదు. వెల ఒకతులం రు 2-8-0. ఒక ఔన్సు (లేక 2½ తులాలు) రు 6-0-0. రెండుఔన్సులు రు 10-0-0. 1 పౌను (లేక 16 ఔన్సులు) రు 72-0-0. కొన్ని రోజులు మాత్రమే తక్కువ వెలలకు అమ్ముతున్నాము. మొదటి ఆర్డరుకు యీ ప్రకటన కత్తిరించి మీ ఆర్డరుతో ఇప్పుడే పంపినయెడల పైన వేసియున్న వెలలలో సగము వెలకు పంపిస్తాము.

ఇంగ్లీషులో లేక ఫ్రెంచిలో రాయండి. ప్రతి ఊరిలోను ఏజంట్లు కావలెను.

*Sole-Distributors :*

**HOUSE OF COMMERCE, (4 D)**

**New Field, GAUHATI — 5.**